# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 290 | పేజీలు: 6 | వెల: రూ.3/- | గురువారం 29 జనవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు

### ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం.

### భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ & సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**పటాన్ చెరు, జనవరి 28 (ప్రభాత ఉదయం):**

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం కర్ధనూర్ గ్రామంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల కాంప్లెక్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యవంతంగా, అత్యాధునిక సదుపాయాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా నిర్మిస్తున్నామన్నారు. మొదటి విడతగా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోపల ఉన్న 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఇంటిగ్రేటెడ్ కార్యాలయములో 11 క్లస్టర్లుగా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్ణయించామని తెలిపారు . అందులో భాగంగా నేడు సంగారెడ్డి జిల్లా కర్ధనూర్‌లో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.



దీనికి సుమారు మూడు ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. 20వేల ఎస్‌ఎఫ్టీలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంపై భారం పడకుండా ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో రాజ్ పుష్ప ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్స్‌ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు నిర్మాణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రాబోయే ఆరు నెలల్లో అధునాతన హంగులతో భవన నిర్మాణం పూర్తి చేయాలని సూచించినట్లు చెప్పారు. అలాగే కనీసం ఐదేళ్ల పాటు ఆయా భవనాల నిర్వహణ బాధ్యత కూడా నిర్మాణ సంస్థలదే ఉండేలా నిబంధనలు పొందుపరిచామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలోకొత్తగా పెళ్లి రిజిస్ట్రేషన్‌కు వచ్చే జంటలకు ,చిన్న పిల్లలతో వచ్చే తల్లులకు, దివ్యాంగులకు వయోవృద్ధులకు,పేద ప్రజలకుఅవసరమైన అన్ని అధునాతన హంగులతో ఫైవ్ స్టార్ వసతులతో, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సామాన్య ప్రజలకు అందుబాటులో తేనున్నామని తెలిపారు.

భవిష్యత్తులో అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శంకుస్థాపనలు చేసి, పూర్తి హంగులతో భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రాజ్ పుష్ప సంస్థ తమ స్వస్థలమైన కరీంనగర్ జిల్లాలో కూడా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మించేందుకు ముందుకు రావడాన్ని అభినందించారు. రాజ్ పుష్పతో పాటు అపర్ణ వంటి ఇతర సంస్థలు కూడా ముందుకు రావడం సంతోషకరమని అన్నారు.భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే, భూమికి భూధార్ మ్యాప్‌ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. భూభారతి కార్యక్రమం ద్వారా ఎక్కడ రిజిస్ట్రేషన్ జరిగినా ఒకే ప్లాట్‌ఫారంలో భూమి వివరాలు, సరిహద్దులు, నిషేధిత సర్వే నెంబర్ల వివరాలు లభించే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నట్లు చెప్పారు. కొత్త యాప్ ద్వారా డబుల్, ట్రిపుల్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూములు అక్రమ రిజిస్ట్రేషన్లను జరుగకుండా ఉంటుందని స్పష్టం చేశారు. భూధార్ కార్డు పూర్తయ్యాక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. అధునాతన టెక్నాలజీతో భూములు సర్వే చేపడుతున్నామని అందుకు 5500 మంది లైసెన్స్ కలిగిన సర్వేయర్లను నియమించామని ,అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సర్వేలు నిర్వహించేందుకు ..మిగతా 2లో



# మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

### విమాన ప్రమాదంతో డిప్యూటి సిఎం అజిత్ పవార్ దుర్మరణం

### పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి

**ముంబై, జనవరి 28 (ప్రభాత ఉదయం)**

మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో-పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో ..మిగతా 2లో

# మున్సిపల్లోనూ సత్తా చాటుతాం

### పార్టీ పనితీరు, గెలుపు అవకాశాలు లక్ష్యంగా ఎంపిక

### సిఎం లేనప్పుడు మంత్రులు తనను కలవడంలో తప్పలేదు

### దీనిపై అసత్య కథనాలు రాయడం సరికాదు

### మిడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం, జనవరి 28 (ప్రభాత ఉదయం)**



మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక అనేది కేవలం ఒకరిద్దరి నిర్ణయం కాకూడదని, అత్యంత పారదర్శకంగా , సమిష్టిగా సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆయా మున్సిపాలిటీల బాధ్యతలు చూస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , సీనియర్ నాయకులు అందరూ కలిసి చర్చించి, ఏకాభిప్రాయంతో ..మిగతా 2లో

# జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి



### ఆదివాసలు అస్తిత్వం దెబ్బతినకుండా మార్పులు

### భక్తులకు వసతి కల్పించేలా జాతరకు భారీగా ఏర్పాట్లు

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**ములుగు, జనవరి 28 (ప్రభాత ఉదయం)**

సమక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క) అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టు లకు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీ షర్ట్ లను పంపిణీ చేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతరకు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన ..మిగతా 2లో

## చరిత్రలో నిలిచేలా మేడారంలో

# శాశ్వత వసతులు

### రూ.251 కోట్లతో మహాజాతర అభివృద్ధి పనులు.

### రద్దీని తట్టుకునే క్యూ లైన్లు, శాశ్వత గద్దెలు, ఆధునిక వసతులు

### ప్లాస్టిక్ రహితంగా గద్దెల పరిసరాలు

**హైదరాబాద్, జనవరి 28 (ప్రభాత ఉదయం)**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరగా గుర్తింపు పొందిన శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర-2026ను చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం విస్తృత స్థాయిలో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టింది. మొత్తం రూ.251 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులు పూర్తి అయ్యి భక్తుల మన్ననలు పొందుతున్నాయ్. భక్తుల సర్వత్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు మాఘ పౌర్ణమి సందర్భంగా జరిగే ఈ జాతరకు 'తెలంగాణ కుంభమేళా'గా విశేష ఖ్యాతి ఉంది. లక్షలాది కాదు? కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ మహాజాతర ..మిగతా 2లో





## ప్రతి విద్యాసంస్థలో

# మెరుగైన బోధన

### బోధనలో నాణ్యత పెరగాలి

### విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో సిఎస్ సమీక్ష

**హైదరాబాద్, జనవరి 28 (ప్రభాత ఉదయం)**

ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్థలోను మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖ పై సంబంధిత ఉన్నతాధికారులతో ..మిగతా 2లో

## రథసప్తమికి 3.45 లక్షల మంది

# భక్తులు రాక

### వాహనాల రద్దీ కోసం మల్టీలెవల్ పార్కింగ్ ఆలోచన

**తిరుమల జనవరి 28 (ప్రభాత ఉదయం)**



రథసప్తమి నేపథ్యంలో ఈ ఏడాది రికార్డుస్థాయిలో 3.45 లక్షల మంది భక్తులు మాడ వీధుల్లో వాహన సేవలను దర్శించుకున్నారని ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి వెల్లడించారు. వాహనాల రద్దీ నేపథ్యంలో తిరుమలలో త్వరలోనే మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్నామని, రాంభగీచా వద్ద భక్తుల తోపులాటలు నివారించేందుకు భవిష్యత్తులో ..మిగతా 2లో

# రాజేంద్రనగర్‌లో సమ్మక్క సారాలమ్మ జాతర





సమ్మక్క సారలమ్మ జాతర లో పాల్గొన్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, తదితరులు... సమ్మక్క సారలమ్మ లను దర్శించుకుంటున్న బీజేపీ గోల్కొండ గోషామహల్ ఇంచార్జీ వై శ్రీధర్.. సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్, జనవరి 28 (ప్రభాత ఉదయం):**

ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జీవించాలని రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ మానస హిల్స్ ఏవీఎస్ రెడ్డి కాలనీ సమీపంలో గల సమ్మక్క సారాలమ్మ దేవాలయాల ప్రాంతంలో బుధవారం సమ్మక్క సారాలమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. దేవాలయ నిర్వాహకులు నీరుడు శ్రీరాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో పూజారి చంద్రకుమార్ నేతృత్వంలో పూజా, జాతర కార్యక్రమాలు నిర్వహించారు. పూజలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం మేడారం లో సమ్మక్క సారాలమ్మ జాతర జరిగే సమయంలో రాజేంద్రనగర్ లో సైతం సమ్మక్క సారాలమ్మ పూజలు ఘనంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ పూజలలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్, నాయకులు పలుగుచెరువు మహేశ్, అర్ శ్రావణ్, అనుముల జాన్ పాల్, బుర్ర మహేందర్ గౌడ్, సురేశ్ ముదిరాజ్, బొక్క ప్రభాకర్ రెడ్డి , సాగర్ గౌడ్, ఎం శ్రీనివాస్ లతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మక్క-సారాలమ్మలకు పూజలు చేశారు

**సమ్మక్క సారాలమ్మలను దర్శించుకున్న బీజేపీ నేత వై.శ్రీధర్**

ఎత్తైన కొండలు, పచ్చని చెట్ల మధ్య కొలువుదీరిన సమ్మక్క సారాలమ్మ తల్లులను దర్శించుకోవడం సంతోషంగా ఉందని బీజేపీ గోల్కొండ గోషామహల్ ఇంచార్జి వై. శ్రీధర్ అన్నారు. కిస్మత్పూర్ కు చెందిన నీరుడు శ్రీరాములు ముదిరాజ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రాజేంద్రనగర్ మానస హిల్స్, ఏవీఎస్ రెడ్డి కాలనీ సమీపంలో సమ్మక్క సారాలమ్మ జాతర, కుంకుమ భరణీ, ఎదుర్కోలు పూజలు ఎంతో ఘనంగా నిర్వహిస్తు వస్తున్నారన్నారు. ఈ పూజా కార్యక్రమాలలో బండ్లగూడ మున్సిపల్ కార్పోరేషన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి పవన్ సాయి, రాజేంద్రనగర్ డివిజన్ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఈ వేణుగోపాల్, విశ్రాంత తహసీల్దార్ భీమయ్య, కప్పె నగేశ్, నాగుల స్వామి. పెంటయ్య లు పాల్గొన్నారు.

**సమ్మక్క సారలమ్మ లకు బీజేపీ నేత తోకల శ్రీనివాస్ రెడ్డి పూజలు:**

సమ్మక్క సారలమ్మ లను బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. అమ్మ వారి దయ నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు.



గుండాల ప్రణయ్ ను సన్మానిస్తున్న 1983వ బ్యాచ్ లో 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు

## వ్యవసాయ విద్యలో పీహెచ్ డీ పూర్తి చేసిన గుండాల ప్రణయ్‌కు సన్మానం

**బుద్వేల్, జనవరి 28 (ప్రభాత ఉదయం):**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జెనెటిక్స్ ప్లాంట్ బ్రీడింగ్ లో పీహెచ్ డీ పూర్తి చేసిన రాజేంద్రనగర్ నివాసి డాక్టర్ గుండాల ప్రణయ్ ను బుధవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన 1983 బ్యాచ్ లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సన్మానించారు. 1983లో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకుని ప్రస్తుతం ప్రాజెక్టు డైరెక్టరేట్ ఆన్ ఫౌల్ట్రీ (పీడీపీ) లో ఉద్యోగం చేస్తున్న గుండాల నర్సింహ్మా కుమారుడు గుండాల ప్రణయ్ బీఎస్సీ అగ్రికల్చర్, ఎంఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేసి పీహెచ్ డీ చేయడం సంతోషకరమన్నారు. తమతో పాటు చదువుకున్న మిత్రుడు గుండాల నర్సింహ్మా కుమారుడు గుండాల ప్రణయ్ దేశానికి అన్నం పెట్టే రైతులకు సేవలందించే వ్యవసాయ విద్యను అభ్యసించడం తమకెంతో సంతోషాన్నిచ్చిం దన్నారు. గుండాల నర్సింహ్మా దంపతులను అభినందించారు. సన్మాణం చేసిన వారిలో 1983 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల సేవా సమితి అధ్యక్షులు అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, క్రిష్ణారావు, అక్కిరాజు సుబ్బారావు, వై. చిన్మయానంద స్వామి, బి.పద్మారావు. ఎం.విజయ్కుమార్, క్రిష్ణారెడ్డి, దశరద. పుంజాల శ్రీనివాస్ గౌడ్, సి కె రమేశ్, సహదేవ్ రెడ్డి , జై రమేశ్, ఉమేశ్, రామారావు. సి అశోక్, హబీబ్, అండాలు లు పాల్గొన్నారు.



బారా ఇమామ్ దర్గా వద్ద రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్, తదితరులు

## ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలి

**రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్**

**బుద్వేల్, జనవరి 28 (ప్రభాత ఉదయం)**

ఫిబ్రవరి 1వ తేదీన సిక్ చావునీ గురుద్వారా బరంబలా లో జరిగే సిక్కుల ర్యాలీ, ఫిబ్రవరి 3,4 తేదీలలో ఎం ఎం పహడీ లో గల బారా ఇమామ్ పహడీ దర్గా లో జరిగే షబే బరాత్ లను దృష్టిలో ఉంచుకుని రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ బుధవారం ఆ ప్రాంతాలను సందర్శించారు. ర్యాలీలు, ఊరేగింపుల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు గురించి పరిశీలించారు. రాజేంద్రనగర్, ఫలక్ నుమా ఏసీపీ లు తుల శ్రీనివాస్, జావీద్ లతో పాటు అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు, డీఐ రవి లతో కలసి పరిస్థితులను సమీక్షించారు. సిక్కు ముస్లీం సోదరులు శాంతియుత వాతావరణంలో తమ పండుగలను నిర్వహించుకోవాలన్నారు. రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఆధ్వర్యంలో పటిష్ట బం దోబస్తును



సిక్ చావుని గురు ద్వారా లో డీసీపీ శ్రీనివాస్



కాంగ్రెస్ నాయకులు రగడంపల్లి శ్రావణ్ జన్మదినం సందర్భంగా కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో రగడంపల్లి శ్రావణ్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి తినిపించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్**

బుద్వేల్, జనవరి 28(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ కో ఆర్డినేటర్, బుద్వేల్ కు చెందిన రగడంపల్లి శ్రావణ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో మానస హిల్స్ సమ్మక్క సారలమ్మ దేవాలయాల ప్రాంగణంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ శ్రావణ్ చేత కేక్ కట్ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, రగడంపల్లి శ్రావణ్ ప్రజల కోసం పని చేసే యువ నాయకుడన్నారు. శ్రావణ్ కు దేవుడు మంచి భవిష్యత్తు నివ్వాలని ప్రార్థిస్తున్నానన్నారు. శ్రావణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నాయకులు పలుగుచెరువు మహేష్, బొక్క ప్రభాకర్ రెడ్డి, అనుముల జాన్ పాల్, సురేష్ గౌడ్, ఎం శ్రీనివాస్ లు ఉన్నారు.

**బుద్వేల్ లో....**

బుద్వేల్ కు చెందిన మాజీ కౌన్సిలర్ కె ఎస్ దయానంద్, దళిత నాయకులు నందిగామ నరసింహ తో పాటు పలువురు నాయకులు శ్రావణ్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

**క్రైస్తవ సంఘాల ప్రతినిదులు సైతం :**

క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ కో ఆర్డినేటర్ గా ఉన్న రగడంపల్లి శ్రావణ్ కు రాజేంద్రనగర్ పోస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. పోస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె సుందర్ పాల్, ఉపాధ్యక్షులు రెవరెండ్ సీ హెచ్ సునీల్ సామ్యూల్, పాస్టర్ బట్టు శ్రీకాంత్ తో పాటు పలువురు పాస్టర్లు శ్రావణ్ కు ఫోన్ ద్వారా జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.



శ్రావణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ కె ఎస్ దయానంద్, దళిత నాయకులు నందిగామ నరసింహ లు



నగరంలో సమావేశమైన క్రైస్తవ సంఘాల ప్రతినిదులు

## క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి చట్టం తీసుకురావాలి: టీయుసీపీఏ విజ్ఞప్తి

**బుద్వేల్, జనవరి 28 (ప్రభాత ఉదయం)**

మత స్వేచ్ఛను పరిరక్షించడానికి, ఇతర మతాలను అవమానించే వారిపై చర్యలు తీసుకోవడానికి రాబోయే అసెంబ్లీ సమావేశాలలో కొత్త చట్టాన్ని ప్రవేశ పెట్టాలని తెలంగాణ యూనైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ (టీయుసీపీఏ) పాలకమండలి సభ్యులు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని కోరారు. వివరాలను టీయుసీపీఏ ప్రధాన కార్యదర్శి గోనె సోలమన్ రాజు వెల్లడించారు. ఇటీవల కాలంలో కొం దరు మత విద్వేశాలను రెచ్చగొట్టే విదంగా వనపర్తి టౌన్, దౌల్తాబాద్, ఘట్కేసర్, జనకంపేట, సలాకపూర్, ఘనపూర్, హత్నూర్ లాంటి ప్రాంతాలలో క్రైస్తవులపై దాడులు చేయగా తమ సంస్థ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిందన్నారు. దీంతో దాడులు చేసిన వారిపై ప్రభుత్వం కేసులు నమోదు చేసిం దని, దానికి తెలంగాణ ప్రభుత్వానికి తెలంగాణ యూనైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలియజేస్తుందన్నారు. ఇంత జరుగుతున్న ఓ పార్టీ అండదండలతో అల్లరి మూకలు చెలరేగి పోతున్నాయని, వారిని అదుపులో పెట్టడానికి మతస్వేచ్ఛ కు బంగం కలిగించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టాన్ని తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో వివిధ చర్చీలకు చెందిన ప్రతినిధులు, తెలంగాణ యూనైటెడ్ క్రిసియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ పాలకమండలి సభ్యులు బిషప్ కె తిమోతి, బిషప్ దన్ రాజ్ కోట, పి. మెన్నో జోయల్, కె డానియెల్, తిమోతి, జీవన్ కుమార్, డి సువార్తమ్మ, సి హేమలత, ఎం శాలిని, జైసన్ డేవిడ్, ఎం భాస్కర్, నవీన్ చిట్టాయి. వి.జయప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌పై దాడి



**దాడికి పాల్పడిన వ్యక్తిని రిమాండ్ చేసిన పోలీసులు**

**బుద్వేల్, జనవరి 28(ప్రభాత ఉదయం)**

ఇద్దరు ఆటో డ్రైవర్ల మధ్య జరిగిన గొడవను ఆపే ప్రయత్నం చేసిన వ్యక్తిపై ఓ ఆటో డ్రైవర్ బ్లేడుతో దాడికి పాల్పడ్డాడు. అత్తాపూర్ సిఐ నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ మెట్ లో నివాసముంటు మమ్మద్ కరీం ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. అదే బస్తీకి చెందిన మహమ్మద్ అరిఫ్ (19) ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఈ నెల 23 చింతల్ మెట్ లో ఆటో స్టాండ్ లో మహమ్మద్ ఆరిఫ్ మరో ఆటో డ్రైవర్ తో గొడవ పడుతున్నాడు. గొడవను ఆపేందుకు మహమ్మద్ కరీం ప్రయత్నించాడు. గొడవ ఆపే ప్రయత్నంలో గుర్తుతెలియని ఆటో డ్రైవర్పై చేయి చేసుకున్నాడు. గొడవ నుండి ఆరిఫ్ రక్షించానని కరీం పుకార్లు చేశాడని కక్ష పెంచుకున్న ఆరిఫ్ ఈనెల 25న మాట్లాడదామని కరీంను పిలిచి అతని మెడ పై బ్లేడుతో దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావమై కరీం ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కరీం తండ్రి మహమ్మద్ హమీద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య యత్నం కేసు నమోదు చేసి అత్తాపూర్ పోలీసులు కరీం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.



ప్రేమావతిపేట లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



మైలార్ దేవుపల్లి లో కార్పొరేటర్ పర్యటన

## అభివృద్ధి పనులు త్వరితగతిగా నాణ్యతగా చేపట్టాలి

**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**బుద్వేల్, జనవరి 28 (ప్రభాత ఉదయం):**

ప్రేమావతిపేట్ లో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్, మహిళ భవనం పనులను బుధవారం మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్డు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. జరుగుతున్న పనులు నాణ్యతగా చేపట్టాలన్నారు. సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏఈ నర్సింహ్మమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, నాయకులు పి.మల్లేశ్ యాదవ్, టి.సురేశ్ ముదిరాజ్, మురలీమోహన్, టి. రఘు ముదిరాజ్, బండి నరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

**మైలార్దేవుపల్లి బస్తీలో....**

మైలార్దేవుపల్లి బస్తీలో డ్రైనేజీ సమస్యలను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. బసీ బిలో మంజూరు అయిన డ్రైనేజీ పనులను త్వరగా చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులు చాలా వరకు పెండింగ్ లో ఉంటున్నాయని, అలా కాకుండ ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండ చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జి. పాండు యాదవ్, నోముల పవన్ యాదవ్, దేవులపల్లి దాసు, శ్రీకాంత్ రెడ్డి, మజహార్, తదితరులు పాల్గొన్నారు.



కాటేదాన్ హోండా షోరూమ్ వద్ద బుధవారం గుర్తు తెలియని వృద్ధుడు రోడ్డు ప్రమాదానికి గురైనాడు. ఆయన ను స్థానికులు కాపాడి సపర్యలు చేశారు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం

# రామారావు నగర్ లో ఆగని అక్రమ నిర్మాణాలు....

**జిహెచ్ఎంసి అనుమతులు ఒకలా నిర్మాణాలు మరొకలా**

**చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు**

**బల్దియా ఆదాయానికి భారీ మొత్తంలో గండి**

**ఈ అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసే నాధుడే లేడా...?**

**కూకట్ పల్లి, జనవరి 28 (ప్రభాత ఉదయం)**



కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తుంగలో తొక్కి అంతస్తుల మీద అంతస్తులు నిర్మిస్తూ అధికారులకు సవాల్ విసురుతున్నారు. కూకట్ పల్లి

సర్కిల్ లోని టౌన్□ప్లానింగ్ అధికారుల మౌనాన్ని ఆసరాగా చేసుకుని సాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు సైతం మిన్న కుండిపోవడం విస్మయం కలిగిస్తుంది. ప్రధానంగా కూకట్ పల్లి సర్కిల్, పాపారాయుడు నగర్, రామారావు నగర్ పరిధిలో అడుగడుగునా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇటీవల కాలంలో కొన్ని ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతూ, వ్యాపార వాణిజ్య కేంద్రాలుగా మారుస్తున్నారు. ప్రధానంగా జీప్లస్ -1 , జిప్లస్ -2 అనుమతులు తీసుకుని అదనపు అంతస్తుల తోపాటు పెంట్□హౌస్లు, అనుమతులు లేకుండా నిర్మిస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం శోచనీయం. మరోవైపు ఎలాంటి అనుమతులు లేకుండా సాగుతున్న నిర్మాణాల పట్ల అధికారులు ఉదాసీన వైఖరిని అవలంభిస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.

పాపారాయుడు నగర్, రామారావు నగర్ ఏరియాలో ఆగని అక్రమ నిర్మాణాలు...

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని పాపారాయుడు నగర్, రామారావు నగర్ ప్రాంతంలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చోటు చేసుకుంటున్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆయా ప్రాంతాల్లో అనుమతులకు మించి అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా అధికారులే వత్తాసు పలుకుతున్నారన్న విమర్శలు లేకపోలేదు. అధికారులు సంబంధిత నిర్మాణదారులతో కుమ్మక్కై ఫ్లోర్ కింత అని అమ్యమ్యాలు తీసుకొని అక్రమ నిర్మాణాలకు వత్తాసుపలుకుతున్నారని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు.

జేబులు నింపుకుంటున్న కిందిస్థాయి సిబ్బంది...

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్లలో టౌన్ ప్లానింగ్ విభాగంలో అనధికారికంగా విధులు నిర్వహిస్తున్న కొంతమంది తమ జేబులు నింపు కోవడంలో సిద్ధహస్తులుగా మారారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఏకంగా టౌన్ ప్లానింగ్ అధికారులకే ఎగనామం పెడుతూ పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసింది. అంతస్తుకింత, పెంట్□హౌసు, సెల్లార్ కి ఇంత అంటూ లెక్కలు కట్టి అందినకాడికి దండుకుంటున్నారని తెలుస్తోంది. ఆయా డివిజన్లలో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే విధంగా వ్యవహరి స్తున్న అనధికార సిబ్బందిపై చర్యలు తీసుకోకపోగా వారికే ఇటీవల కాలంలో ప్రధాన బాధ్యతలను అప్పగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తుండడం కొసమెరుపు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి అక్రమాల కు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# కలెక్టరేట్‌లో హెల్ప్ డిస్క్ ఏర్పాటు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ..

**జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 28(ప్రభాత ఉదయం):**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు నిర్వహణ నేపథ్యంలో జిల్లా లోని ప్రజలు ఎన్నికల సంబంధించిన సమస్య , సందేహాలను నివృతి, అలాగే నిబంధనలు ఉల్లంఘనలపై ఫిర్యాదులను హెల్ప్ డిస్క్ కు ఫోన్ చేయవచ్చని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పిశీకేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్బంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ నందు సెల్ 9390830087 నెంబర్ తో హెల్ప్ డిస్క్ ను ఏర్పాటు చేశామన్నారు.నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు పూర్తి వివరాలకై ఖచ్చితమైన సమాచారం కోసం, వివరాలకై హెల్ప్ డెస్క్ ను నెంబర్ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.అలాగే ఏమైనా సందేహాలు, సమస్యలు ఉన్నట్లయితే హెల్ప్ డెస్క్ ఫోన్ చేసి పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు, ఎన్నికలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన జరుగుతే కూడా ఫిర్యాదులు చేయవచ్చని అన్నారు, ఇట్టి హెల్ప్ డిస్క్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కోరారు.



స్టేషన్ ఘనపూర్ లో అదనపు కలెక్టర్

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రిలో నిబంధనలు పాటించాలి

**నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన**

**జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్.**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 28(ప్రభాత ఉదయం):**

నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. 28 జనవరి -2026 బుధవారం నుండి మున్సిపల్ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయినందున జనగామ లోని మున్సిపల్ కార్యాయలం, స్టేషన్ ఘన్‌పూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలను బుధవారం అదనపు కలెక్టర్ ఆయా ప్రాంతాల్లో పర్యటించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనగామ మున్సిపాలిటీలో 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నందున అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు ఇబ్బందులు కలుగకుండా ఒక్కొక్క వార్డుకు మూడు కౌంటర్ల చొప్పున 10 కౌంటర్లు, అలాగే స్టేషన్ ఘన్ పూర్‌లో మొత్తం 18 వార్డులు ఉండగా, ఒక్కొక్క వార్డుకు మూడు నామినేషన్ కౌంటర్ల చొప్పున 6 కౌంటర్లను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ నెల 30వ తేది వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు స్వీకరిస్తారని అన్నారు. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనల సూచనల మేరకు అవసరమైన ధృవీకరణ పత్రాలను నామినేషన్‌తో తప్పక సమర్పించాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని, అలాగే నామినేషన్ల స్వీకరణ పై పూర్తి అవగాణ కలిగి ఉండాలని అన్నారు, అలాగే రిటర్నింగ్ అధికారులు అందరు సమన్వయంతో ఒక టీమ్ వర్క్ గా విదులు నిర్వహించి విజయవంతంగా చేయాలని అన్నారు. అలాగే పలు సూచనలు, సలహాలతో పాటు ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అదనపు కలెక్టర్ దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు మహేశ్వర్ రెడ్డి, రాధాకృష్ణ, రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తక్కువ సమయంలో దర్శనం

# క్యూ లైన్ ఇబ్బందులు లేవు

**జాతర ఏర్పాట్లు అభినందనీయం: భక్తుల హర్షం**

**మేడారం జనవరి28(ప్రభాత ఉదయం)**

శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈసారి మేడారంలో తక్కువ సమయంలో దర్శనం జరుగుతోందని, భారీ రద్దీ ఉన్నప్పటికీ ఎక్కడా తొక్కిసలాటలు జరగకుండా, క్యూ లైన్లో ఇబ్బందులు లేకుండా దర్శనం సాఫీగా సాగుతోందని భక్తులు పేర్కొంటున్నారు. క్రమపద్ధతిలో ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, పోలీసులు, వాలంటీర్ల నిరంతరం మార్గనిర్దేశర చేయడంతో దర్శనానికి ఎక్కువ సమయం పట్టడం లేదని తెలిపారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి ఏర్పాట్లు మరింత మెరుగ్గా ఉన్నాయని, స్వల్ప వ్యవధిలోనే దర్శనం పూర్తవుతోందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే, మేడారం చేరే రహదారులు వెడల్పుగా, సౌకర్యంగా ఉండటంతో వాహనాల రాకపోకలు సులభంగా సాగుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గాయని భక్తులు తెలిపారు. పార్కింగ్ ప్రాంతాల నుంచి గ్దదెల వరకు స్పష్టమైన దారి సూచనలు ఏర్పాటు చేయడంతో దారి తప్పే పరిస్థితి లేకుండా ఉందని పేర్కొన్నారు. భారీగా భక్తులు తరలివస్తున్నప్పటికీ వైద్య సేవలు, తాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రత, భద్రతా చర్యలు అన్నీ సమర్థవంతంగా అమలవుతున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా వైద్య సిబ్బంది, అంబులెన్సులు అందుబాటులో ఉండటం భక్తులకు భరోసానిస్తోందని తెలిపారు.




క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న సబ్ రిజిస్ట్రార్

# ప్రజలకు హక్కులపై అవగాహన కల్పించడంలో ముందున్న ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ సొసైటీ

**రాష్ట్ర అధ్యక్షుడు ఎరుకల మహేందర్ గౌడ్**

**ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ**


**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 28 (ప్రభాత ఉదయం)**

ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జనగామ ఆర్డీఓ, సబ్ రిజిస్ట్రార్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ కార్యాలయలలో బుధవారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు ఎరుకల మహేందర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ అధికారి అనిల్ కుమార్, లీగల్ అడ్వైజర్ జి.అనిల్ కుమార్ గౌడ్ లు హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు హక్కులపై అవగాహన కల్పించడంలో ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.సమాచార హక్కు (ఆర్టిఐ), మానవ హక్కుల పరి రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఐ హ్యూమన్ రైట్స్ సొసైటీ జనగామ జిల్లా ఇంచార్జ్ పడమటింటి ఏసు పాదం, జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, మహేష్, కుమార్, జెగిటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక-సారలమ్మ జాతర ప్రారంభం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు

**మహాదేవుని శ్రీనివాస్**

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 28(ప్రభాత ఉదయం): మేడారం సమ్మక్కఉ సారలమ్మ మహాజాతర ప్రారంభం సందర్భంగా ప్రజలందరికీ కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన లో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ త్యాగానికి, ధిక్కారానికి ప్రతీకలుగా నిలిచిన ఆదివాసీ దేవతలు సమ్మక్కఉసారలమ్మలు కోట్లాది భక్తుల ఆరాధ్య దైవాలుగా వెలుగొందుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రలో అన్యాయానికి ఎదురొడ్డి నిలిచిన పోరాట గాథకు సమ్మక్కఉసారలమ్మలు ప్రతీకలని, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటే మహోన్నత పర్వదినమే మేడారం జాతర అని ఆయన అన్నారు. భక్తుల కొంగుబంగారంలా కొలువైన తమ ఇల వేల్పులకు మొక్కులు చెల్లించేందుకు, కోరిన కోరికలు తీర్చాలని ఆకాంక్షిస్తూ దేశం నలుమూలల నుంచే కాక విదేశాల నుంచికూడా భక్తులు తరలివచ్చే అపూర్వ ఆధ్యాత్మిక మహోత్సవం మేడారం జాతర అని అన్నారు. కోట్లాదిగా భక్తులు పాల్గొనే ఈ జాతర కుంభమేళాను తలపించే విధంగా విశాలత, వైభవంతో కొనసాగుతుండటం తెలంగాణకు గర్వకారణమని తెలిపారు. సమ్మక్కఉ సారలమ్మల ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మహాజాతర శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో సాగాలన్నారు.





ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న పోలీసులు

# ఇసుక ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన పోలీసులు

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 28 (ప్రభాత ఉదయం) :**

జిల్లా లోని దేవరుప్పుల మండల కేంద్రం దాదా సాహెబ్ కాలనీ పరిధిలో ఉన్న వాగు నుండి అక్రమంగా గొల్లపల్లి గ్రామానికి చెందిన బట్ట పరుశరాములు తన ట్రాక్టర్ లో ఇసుకను నింపి తరలి స్తుండగా అతని ట్రాక్టర్ ను

అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దేవరుప్పుల పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్ తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా వాగు నుండి అక్రమంగా ఇసుకను టాక్టర్లలో తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. ఎస్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఉన్నారు.




ఉచిత వైద్య శిబిరం పోస్టర్ విడుదల చేస్తున్న బిజెపి నాయకులు

# ఎర్రబోడ ప్రభుత్వ పాఠశాలలో ఫిబ్రవరి 1న ఉచిత వైద్య శిబిరం:

**రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఎం.వనిత రెడ్డిలి**

**ఉచిత ఆరోగ్య శిభిరాన్ని సద్వినియోగించుకోవాలి..**

**రాజేంద్రనగర్,జనవరి28(ప్రభాత ఉదయం)**

ఎర్ర గౌడ ప్రభుత్వ పాఠశాలలో ఫిబ్రవరి ఒకటో తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం వనితారెడ్డి తెలిపారు. బుధవారం హైదర్ గూడ లో ఉచిత వైద్య శిబిరం పోస్టర్ నుడెక్కన్ విజన్ ఐకేర్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ సుఫియాన్, డివిజన్ బిజెపి అధ్యక్షులు సందీప్ ముదిరాజ్, పార్టీ నాయకులు మల్లేష్ చారి, నాగమణి, వెంకటేష్ లతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వనిత రెడ్డి మాట్లాడుతూ...ఆరోగ్య శిభిరాలను సద్వినియోగించుకొని పేదలు తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. సీనియర్ కన్సల్టెంట్ ఆప్టోమెట్రిస్ట్ సయ్యద్ సుఫియాన ...నివారణ,ఆరోగ్య సంరక్షణ,ఆరోగ్య అవగాహన ఎంతో అవసరమని అందుకు మెగా హెల్త్ క్యాంప్ ప్రాథమిక లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తుందన్నారు.ముందస్తు రోగ నిర్ధారణను ప్రోత్సహించడం,సమాజానికి అందుబాటులో ఉన్న నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం అని ఆయన నొక్కి చెప్పారు.ఫిబ్రవరి 1వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల ఈ శిబిరం ఉచిత వైద్య సేవలను అందిస్తుందన్నారు.ఈ పరీక్షలలో పూర్తి కంటి తనిఖీ,దంత తనిఖీ,సాధారణ ఆరోగ్య తనిఖీ,రక్తపోటు తనిఖీ,డయాబెటిక్ తనిఖీ,జనరల్ వైద్యుల సంప్రదింపులు,ఆర్థోపెడిక్ వైద్యుల సంప్రదింపులు,పీడియాట్రిక్ వైద్యుల సంప్రదింపులు,హియరింగ్ ఎయిడ్,హియరింగ్ చెకప్,అనేక ఇతర ముఖ్యమైన ఆరోగ్య సేవలు,మెగా హెల్త్ క్యాంప్‌కు న్యూ హోప్ స్పీచ్,హియరింగ్ క్లినిక్,సుశీల నేత్రాలయ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్,జెర్మాటెన్ హాస్పిటల్ వంటి ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థలు మద్దతు ఇస్తున్నట్లు వివరించారు.ఇవి నిపుణులు,నమ్మకమైన వైద్య సంరక్షణను అందిస్తాయని వివరించారు.ఈ చొరవ సమాజ సంక్షేమం,నివారణ ఆరోగ్య సంరక్షణ,ప్రజారోగ్య అవగాహన వైపు బలమైన అడుగడుగునా నిలుస్తుందన్నారు.

# అధికారం మారింది.. కానీ అధికారుల తీరు మారలేదు

**హైకోర్టు మొట్టికాయలు వేసినా అక్రమ నిర్మాణాన్ని కూల్చరేం?**

**పోలీసుల సాకుతో కార్పొరేటర్ అక్రమ కట్టడాన్ని కాపాడుతున్న వైనం**

**బీఆర్ఎస్ ఏజెంటులా వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహం**

**కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ తీరుపై కాంగ్రెస్ నేత యుగంధర్‌రెడ్డి ధ్వజం**



**కూకట్ పల్లి, జనవరి 28 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలో ప్రభుత్వం మారింది.. పాలన మారింది.. కానీ కూకట్‌పల్లి జోన్ పరిధిలో మాత్రం అధికారుల తీరు మారలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, ఇక్కడి అధికారులు మాత్రం ఇంకా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల కనుసన్నల్లోనే నడుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తీరుపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఆయన ఎమ్మెల్యేకు భయపడుతూ, అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మండిపడ్డారు.

కోర్టు ఆదేశాలకూ బేఖాతరు

బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా అనుమతులకు మించి అదనంగా మూడు అంతస్తులు నిర్మించిన వ్యవహారంపై యుగంధర్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఈ అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని సాక్షాత్తు హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా, జోనల్ కమిషనర్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కోర్టు ఆదేశాలను అమలు చేయడంలోనూ కమిషనర్ తాత్సారం చేయడం వెనుక ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు.

రేపు మాపు అంటూ కాలయాపన


అక్రమ కట్టడాన్ని కూల్చేస్తామని చెబుతూనే, నెలలు గడుపుతున్నారని యుగంధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీసారి బందోబస్తుకు బాలానగర్ పోలీసులు సిబ్బందిని ఇవ్వడం లేదంటూ సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కేవలం కార్పొరేటర్‌ను కాపాడేందుకే పోలీసుల మీద నెపం నెట్టివేస్తూ, జోనల్ కమిషనర్ నాటకాలాడుతున్నారని దుయ్యబట్టారు. కలిసిన ప్రతీసారి ఈరోజు కూలగొడతా.. రేపు కూలగొడతా అని చెప్పడమే తప్ప, క్షేత్రస్థాయిలో చర్యలు శూన్యం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్ ఏజెంటులా**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా పనులు కాకపోవడానికి ప్రధాన కారణం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహానే అని యుగంధర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. కమిషనర్ తీరు చూస్తుంటే ప్రభుత్వ అధికారిలా కాకుండా, బీఆర్ఎస్ పార్టీకి ఏజెంటులా వ్యవహరిస్తున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే  అంటే భయం, అక్రమ నిర్మాణాలు అంటే అధికారులకు ఎక్కడలేని ప్రియం అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కమిషనర్ తన వైఖరి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, తక్షణమే అక్రమ భవనాన్ని కూల్చివేయాలని డిమాండ్ చేశారు.







# మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**పటాన్ చెరు, జనవరి 28**

(ప్రభాత ఉదయం): మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమైన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. జిన్నారం మండల పరిధిలోని జంగంపేట్‌లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు. జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని జంగంపేట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువకులు సుమారు 50 మంది కలిసి బిఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీకి  రాజీనామా చేసి  కాంగ్రెస్ పార్టీ లోకి గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజిపల్లి గ్రామ నాయకులు కూడా చేరారు. పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖాజిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు సభ్యుడు రాజేశ్వరి మహేందర్‌తో పాటు కంజర్ల జగన్, కంజర్ల మహేష్, గద్దె ప్రణీత్, నరేందర్, గౌతమ్, తదితరులను ఈసందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్  పార్టీలో చేరిన యువకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# దీర్ఘకాలిక రోగాలకు వైద్యులు పరీక్షలు

**ఆయుష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 28ప్రభాత ఉదయం)**

తెలంగాణ ప్రభుత్వం యోగ అధ్యయన పర్షద్ , ఆయుష్ శాఖ డైరెక్టర్ అండ్ సెక్రటరీ డా. పెరుగు శ్రీకాంత్ బాబు ,కొనిజెటి రోషయ్య నేచర్ క్యూర్ హాస్పిటల్ డాక్టర్ ఏ. మాలతీ శ్యామల సూపరింటెడెంట్ ఏర్పాటు చేసిన ఆయుష్ మెడికల్ క్యాంపు నామ్ వాయు మిత్ర  ప్రకృతి వైద్యము , యోగ శిబిరం  జి జి హెచ్ నిర్వహించబడింది. రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు సి అయ్యప్ప రెడ్డి, సెక్రటరీ రమేష్ రెడ్డి లు సందర్శించారు..ప్రజలు బారి ఎత్తున పాత్రులై, వైద్యపరీక్షలు చేయించుకున్నారు. క్యాంపు కోర్డినేటర్ ఏ. నవీన్ జ్యోతి, డా. లక్ష్మీ సువర్ణ సీనియర్ మెడికల్ ఆఫీసర్,  డా. సులేఖ, యోగ ఇంస్ట్రుక్టర్లు మరియు జూనియర్ డాక్టర్లు పాలుగొన్నారు.క్యాంపు విజయవంతంగా నిర్వహించుటకు సహకరించిన ప్రజలకు ఎలక్ట్రానిక్, మీడియా మిత్రులకు మా ధన్యవాదములు. ఈ యొక్క శిబిరం లో అక్యూపెంక్చర్, డైట్ కౌన్సిలింగ్, యోగ థెరపీ, ఫిజియో థెరపీ సేవలను అందించినరు. మొండి , దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స నేచర్ క్యూర్ హాస్పిటల్, హైద్రాబాద్ ఐ పీ ,ఒ పీ సేవలను ఉపయోగించు కోవాలని తెలియజేసినారు



# కోట్ల రూపాయల నిధులతో పటాన్ చెరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, జనవరి 28 (ప్రభాత ఉదయం):**

పటాన్ చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో 3 కోట్ల 33 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు బుధవారం  పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శ్రీకారం చుట్టారు. పటాన్ చెరు డివిజన్ అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం నిధులు విడుదల చేస్తూ,అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తున్నామని ఆయన తెలిపారు. హాజరైన స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



**మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట: ఎమ్మెల్యే**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చోటి మసీద్ కు సంబంధించిన స్థలంలో 30 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించ తలపెట్టిన షాపింగ్ కాంప్లెక్స్ పనులకు బుధవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేసారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైనార్టీల సంక్షేమానికి ఎల్లప్పుడూ తాను ముందు ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి: రాజసింహారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 28 ( ప్రభాత ఉదయం ):-**

ప్రతి ఒక్కరూ సేవా భవాని అలవర్చుకోవాలని అల్వాల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు రాజసింహారెడ్డి అన్నారు. బుధవారం రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో అల్వాల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు రాజసింహారెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా బావ నిలబడుచుకోవాలి అన్నారు. ఉచిత వైద్య శిబిరం ప్రేమించడం వలన  మంచి స్పందన వచ్చిందని అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెడికల్ టీం డాక్టర్ సిఫారి ఓజోన్ హాస్పిటల్ వైద్య సిబ్బంది ఈ శిబిరంలో వైద్య సేవలు అందించి ఉచితముగా మందులకు అందించాలని చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరం రెండవసారి గోపాల్ నగర్ లో జరగడం వైద్య బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆంజనేయస్వామి దేవాలయం ఏకలవ్య నగర్ కాలనీ చుట్టుపక్కల ఉన్న వారు ఈ వైద్య సేవలను వినియోగించుకున్నారని అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారు 60 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీరియల్స్ అసోసియేషన్ సభ్యులు రాజసింహారెడ్డి, పద్మాచారి, బిక్షపతి, రామచంద్రయ్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్‌నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

**కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ డివిజన్ ) జనవరి 28 ( ప్రభాత ఉదయం ):-**

ఉప్పల్ డివిజన్ పరిధిలోని రాజ్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఉప్పల్ డివిజన్‌లోని రాజ్‌నగర్‌కాలనీ సమగ్రాభివృద్ధికి కృషి చేయనున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి అన్నారు.   రాజ్‌నగర్ కాలనీలో 42 లక్షల రూపాయల వ్యయంతో  చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. కాలనీవాసులు రజితాపరమేశ్వర్‌రెడ్డి దృష్టికి స్థానిక సమస్యలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని తన దృష్టికి వచ్చిందన్నారు.  వర్షం పడితే రోడ్లన్నీ కూడా వరదతో నిండిపోతున్నాయన్న విషయాన్ని తెలుసుకున్నామని అన్నారు. డ్రైనేజీ, వర్షపు నీటి సమస్య పరిష్కారానికి సకాలంలోనే పనులను చేపడతానని కాలనీవాసులకు వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెల్ గౌడ్, ఏఈ రాజ్ కుమార్, హెచ్‌ఎం డబ్ల్యూఎస్  అధికారి సత్యనారాయణ,దుబ్బ నర్సింహ రెడ్డి, కలూరి వేణు, అయోధ్య, సల్లా ప్రభాకర్ రెడ్డి, జీవన్ రెడ్డి, డేవిడ్, కిషోర్, కేశవ రావు, పవన్, బాలు, నాగరాజు, రాజ్ కుమార్, చంద్రం, ప్రశాంత్, చారి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( చిలుక నగర్ డివిజన్ ) జనవరి 28 ( ప్రభాత ఉదయం ):-**

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో సరస్వతీ నగర్ కాలనీలోని ఖాళీ స్థలంలో వాకర్స్ కొరకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగింది అలాగే ఒక స్టోర్ రూమ్ నిర్మించడం జరిగింది. పనులు పూర్తి అయినందున ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి వాకింగ్ ట్రాక్, స్టోర్ రూమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని కాలనీలు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని అన్నారు. స్థానికుల కోరిక మేరకు తొందర్లోనే ఇందులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని ఆయనహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఈ  ఉమామహేశ్వరి, ఏ ఈ సూరజ్, వర్క్ ఇన్స్పెక్టర్ తో పాటు బిఆర్ఎస్  పార్టీ నాయకులు కార్యకర్తలు, బాపూజీ నగర్, సరస్వతి నగర్ కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి: కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 28(ప్రభాత ఉదయం)

మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గద్వాల్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు స్వీకరించు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. పోటీ చేయు అభ్యర్థులకు అందించే పత్రాలు, నామినేషన్ డిపాజిట్ రిజిస్టర్,ఇతర రిజిస్టర్లు,సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. మున్సిపాలిటీకి ఖరారు చేసిన రిజర్వేషన్ల ప్రకారం సంబంధిత వర్గాల అభ్యర్థుల నుంచి నామినేషన్లు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు తమ దరఖాస్తుకు జతపరచాల్సిన వయసు,కుల,ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం స్వీకరించాలన్నారు.పోటీ చేయు అభ్యర్థులు మున్సిపాలిటీ కి చెల్లించాల్సిన పన్నులు పెండింగ్ ఉంటే వెంటనే కట్టించుకోవాలన్నారు. అభ్యర్థులు నామినేషన్ ఫారాన్ని పూర్తిగా పూరించి, ఏ అంశం కూడా వర్తించని పక్షంలో ఖాళీగా వదలకుండా నీల్ అని నమోదు చేసేలా అధికారులు వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. నామినేషన్ల డిపాజిట్ స్వీకరించాక రసీదును అందజేయాలన్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితో పాటు ప్రతిపాదించే ఇద్దరినీ మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ వద్ద పటిష్ట బందోబస్తు ఉండాలన్నారు. సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్ లో ఉండే అన్ని అంశాలను అభ్యర్థులు కరెక్టుగా పూరించేలా అవగాహన కల్పించాలన్నారు. నామినేషన్ స్వీకరణ వివరాలు టి-పోల్ లో పక్కాగా నమోదు చేయాలని, నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా పోటీ చేయు అభ్యర్థులకు అవసరమైన సలహాలను ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. హెల్ప్‌డెస్క్ వద్ద వార్డు వారీగా పోలింగ్ స్టేషన్‌ల జాబితా తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పత్రాలను పోటీ చేయు అభ్యర్థులకు అందజేయాలనీ, అందులోని మార్గదర్శకాలు వారు క్షుణ్ణంగా అర్థం చేసుకొని పాటించేలా చూడాలన్నారు.ఈ సందర్భనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,మున్సిపల్ కమిషనర్ జానకి రామ్,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే గద్వాల అభివృద్ధి

గద్వాల జిల్లా ప్రతినిధి,జనవరి 28 ( ప్రభాత ఉదయం)



గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గద్వాల అబీవృద్ధి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గద్వాల ఏమాత్రం జరగలేదని స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతగద్వాలలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఇద్దరు కలిసి ఆడుతున్న డ్రామాలు ప్రజలకు అర్థమయ్యిందని, మీ ఆటలు సాగవని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన ఒకరికొకరు తిట్టుకోవడం పరిపాటిగా మారిందని అన్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, ప్రజలే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ వేసే ఎత్తుగడలను దీటుగా ఎదుర్కొని ఓటర్లను వీలైనన్ని ఎక్కువసార్లు కలిసి ఓటును అభ్యర్థించాలని సూచించారు. గద్వాలలో ఓట్లు అడిగే హక్కు ఒక్క బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే దక్కుతుందన్నారు. గద్వాల జరిగిన అభివృద్ధి పై చర్చకు పాలమూరు ఎంపీ డికె అరుణ సిద్ధమా అని సవాల్ విసిరారు. బీఅర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్ని పార్టీలు నావే అంటూ... జెండాలు మార్చే రెడ్డి గా మారాడన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నాని చెబుతున్న గద్వాల ఎమ్మెల్యే దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల తరపున ప్రచారం చేసి, బీఫారాలు పంపిణి చేయాలని సవాల్ విసిరారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గద్వాలను అభివృద్ధి చేసుకున్నాము అని, గద్వాలలో గులాబీ జెండా ఎగుర వేసేందుకు ప్రతి కార్యకర్త పోరాడాలని సూచించారు. గద్వాల లో మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ ఆధ్వర్యంలో మరోసారి గులాబీ జేండా ఎగుర వేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఆరు గ్యారెంటిలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికట్టాలి అని మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ అన్నారు. బీఅర్ఎస్ ప్రభుత్వం హయాంలో గద్వాల అన్నిరంగాలలో అభివృద్ది జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏమాత్రం జరగలేదన్నారు. తెలంగాణ లో అభివృద్ధిని పక్కన పెట్టి బీఆర్ఎస్ పార్టీపై నిందలు వేయడమే లక్ష్యంగా కాంగ్రెసు ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. గద్వాల అభివృద్ధి కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. గద్వాల అభివృద్ధి కోసం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గద్వాల ఎమ్మెల్యేకు అడిగినవన్నీ కాదనకుండా ఇచ్చాడు. తండ్రి లాంటి కేసీఆర్ ను ఎమ్మెల్యే మోసం చేశారని ఆరోపించారు. విద్వత్ గద్వాల ప్రజలు ఎంతో విజ్ఞులు అని మున్సిపాలిటీ ఎన్నికల్లో మీ కుట్రలను పటాపంచలు చేస్తారన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గద్వాల పట్టణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీనీ ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతునాయుడు, నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, ధరూర్ మాజీ జెడ్పీటీసి పద్మావెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ యూసుఫ్, కోటేష్, పటేల్ జనార్ధన్ రెడ్డి, అతికూర్ రెహ్మన్, కోటేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అకాడమీని సందర్శించిన నూతన జూనియర్ సివిల్ జడ్జిలు

రాజేంద్రనగర్, జనవరి ప్రభాత ఉదయం)



నూతనంగా నియమితులైన 11 మంది జూనియర్ సివిల్ జడ్జిలు, జ్యూడిషియల్ అకాడమీలో శిక్షణలో భాగంగా బుధవారం ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీను సందర్శించారు. నేర న్యాయ వ్యవస్థలో కీలక భాగస్వాములైన పోలీస్, ప్రాసిక్యూషన్, కరెక్షన్ విభాగాల పాత్రపై అవగాహన పెంపొందించుకునే ఉద్దేశంతో ఈ స్టడీ టూర్ నిర్వహించబడింది.సందర్శనలో భాగంగా ట్రైనీ జూనియర్ సివిల్ జడ్జిలు ముందుగా అకాడమీ ఉన్నతాధికారులతో సెమినార్ హాలులో ప్యానెల్ డిస్కషన్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్-సర్వీస్) జి. కవిత, అసిస్టెంట్ డైరెక్టర్లు ఘంటా వెంకట్రావ్, శ్రీనివాసరెడ్డి, నరహరి, ఫోరెన్సిక్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ధనజ, లా ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ రవికుమార్, వరలక్ష్మి, అవుట్‌డోర్ అసిస్టెంట్ డైరెక్టర్ వి.వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ జి. కవిత మాట్లాడుతూ, అకాడమీలో ఇండక్షన్ , ఇన్-సర్వీస్ ట్రైనీలకు అందిస్తున్న ఇండోర్, అవుట్‌డోర్ శిక్షణ విధానం, అలాగే తెలంగాణ పోలీస్ అకాడమీ సాధించిన జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవార్డులు మరియు ఐఎస్ఓ సర్టిఫికేషన్ల గురించి వివరించారు.అసిస్టెంట్ డైరెక్టర్ ఘంటా వెంకట్రావ్, ఇండోర్ సబ్జెక్టుల ప్రాముఖ్యతను వివరిస్తూ, క్రిమినల్ జస్టిస్ సిస్టంలో భాగమైన వివిధ విభాగాలు చట్టబద్ధంగా పరస్పరం ఎలా సమన్వయంతో పనిచేయాలి అనే అంశాలపై చర్చించారు. క్రిమినల్ కేసుల దర్యాప్తు విధానాలపై జడ్జిలు అడిగిన ప్రశ్నలకు అసిస్టెంట్ డైరెక్టర్లు సమగ్ర సమాధానాలు అందించారు. లా ఫ్యాకల్టీ సభ్యులు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఫిజికల్ ఫిట్‌నెస్ శిక్షణ అంశాలపై అవుట్‌డోర్ అసిస్టెంట్ డైరెక్టర్ వి.వి. శ్రీనివాసరావు వివరించారు.తదుపరి, ట్రైనీ జడ్జిలు అకాడమీ ప్రాంగణంలో ఉన్న ఆచార్య నాగార్జున గ్రంథాలయం, డాక్టర్ హాంకిన్స్ మ్యూజియం, ఫోరెన్సిక్ ల్యాబ్, ఫైరింగ్ రేంజ్‌లు, ఇంటర్నేషనల్ మరియు సీనియర్ ఆఫీసర్స్ మెస్, కె.ఎస్. వ్యాస్ జూనియర్ ఆఫీసర్స్ మెస్, పలు ఆడిటోరియంలను సందర్శించారు. అలాగే శిక్షణా గ్రౌండ్స్, క్రీడాభవనం, జిమ్‌లు, కోర్టులను పరిశీలించి అక్కడి సౌకర్యాల పట్ల ఆనందం వ్యక్తం చేశారు.అకాడమీలో ఉన్న జాతీయ స్థాయి శిక్షణా మౌలిక సదుపాయాలపై జూనియర్ సివిల్ జడ్జిలు ప్రత్యేక ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం మొత్తం డి.ఎస్.పీ. సతీష్ లైజన్ ఆఫీసర్‌గా వ్యవహరించి, ట్రైనీ జడ్జిలకు అకాడమీలోని వివిధ విభాగాలను పరిచయం చేశారు.ఈ కార్యక్రమం లో వివిధ విభాగాల ఇంచార్జి లు ఐటీ ఎస్ ఐ శేఖర్,అడ్మిన్ ఇన్స్పెక్టర్ మహేష్, క్యూ ఏం శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.




# ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన మంచి నీరు అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే గూడెం

పటాన్ చెరు, జనవరి 28 (ప్రభాత ఉదయం):

ప్రతి ఇంటికీ తాగునీరు అందించే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఏపీఆర్ లగ్జూరియా కాలనీలో నూతనంగా నిర్మించిన మంజీరా సంపు హౌస్ ను బుధవారం ఆయన ప్రారంభించారు.ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటి జలాలు అందించాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు కాలనీ వాసులు,, తదితరులు పాల్గొన్నారు




# మున్సిపాలిటీ నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 27 ( ప్రభాత ఉదయం)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో, జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, గద్వాల , అయిజ పట్టణాల్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం పరిశీలించారు.ముందుగా గద్వాల పట్టణంలోని మున్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ , అక్కడ కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియ, నిర్వహణ తీరుపై మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ తో చర్చించారు. అలాగే నామినేషన్ సమయంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లపై గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య తో వివరాలు తెలుసుకున్నారు. నామినేషన్ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుతంగా, సజావుగా సాగేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం అయిజ పట్టణంలోని న్యూ గంజి ప్రాంతంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న నామినేషన్ ప్రక్రియపై మున్సిపల్ కమిషనర్ సైదులు గారితో చర్చించగా, భద్రతా ఏర్పాట్లపై డీఎస్పీ వై. మొగిలయ్య, శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టాటాబాబు, అయిజ ఎస్ఐ శ్రీనివాస్ లతో సమీక్షించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, క్రమబద్ధంగా జరిగేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇరు పట్టణాల్లో నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఏర్పాటు చేసిన వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, అభ్యర్థులు మరియు ప్రజలకు అసౌకర్యం కలగని విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల సమయంలో జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తి అప్రమత్తతతో పనిచేస్తుందని, ప్రజలు పోలీస్ మరియు ఎన్నికల అధికారులకు సహకరించాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.




క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న సబ్ రిజిస్ట్రార్

# ప్రజలకు హక్కులపై అవగాహన కల్పించడంలో ముందున్న ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ సొసైటీ

## రాష్ట్ర అధ్యక్షుడు ఎరుకల మహేందర్ గౌడ్

## ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 28 (ప్రభాత ఉదయం)

ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జనగామ ఆర్డీఓ, సబ్ రిజిస్ట్రార్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ కార్యాలయలలో బుధవారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు ఎరుకల మహేందర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ అధికారి అనిల్ కుమార్, లీగల్ అడ్వైజర్ జి.అనిల్ కుమార్ గౌడ్ లు హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు హక్కులపై అవగాహన కల్పించడంలో ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.సమాచార హక్కు (ఆర్టిఐ), మానవ హక్కుల పరి రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఐ హ్యూమన్ రైట్స్ సొసైటీ జనగామ జిల్లా ఇంచార్జ్ పడమటింటి ఏసు పాదం, జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, మహేష్, కుమార్, జెగిటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608